# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

<u>ప్రత్యేక బులెటిన్ నెం. 3/2020</u> <u>తేది:11.06.2020</u>

గడిచిన 24 గంటలలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం నైరుతి ఋతుపవనాలు ఈరోజు అనగా 11.06.2020 నాడు రాష్ట్రంలోకి అన్ని జిల్లాలో (ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలు మినహా) వ్యాపించాయి. కావున రైతులు ఈ క్రింది సూచనలు పాటించవలసిందిగా కోరుతున్నాము

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాష్ట్రం లో వివిధ జిల్లాలలో (ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, నల్గొండ జిల్లాలు మినహా) 50 మీ.మీ నుండి 60 మీ.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యింది మరియు రాబోవు రెండు రోజులలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున రైతులు వర్షాధారంగా సాగుచేసే పంటలైన కంది, ప్రత్తి, జొన్న, సోయాచిక్కుడు, పెసర, మొదలగు పంటలను విత్తుకోవాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు దీర్ఘకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- వరి సాగు చేసే పొలాల్లో జనుము మరియు జీలుగను పచ్చి రొట్ట పైరుగా, ఆలస్యంగా నీరు విడుదలయ్యే ప్రాంతాలలో పెసరను పైరుగా లేనిచో పచ్చి రొట్టగా విత్తుకోవాలి.
- కంది మరియు ప్రత్తి (1:4 లేదా 1:6), కంది మరియు జొన్న (1:4), కంది మరియు సోయాచిక్కుడు (1:7) పంటలను అంతరపంటలుగా సాగుచేసుకోవాలి.
- నీటి వసతిలేని రైతులు తేలికపాటి నేలలలో ప్రత్తి మరియు సోయాచిక్కుడు వంటి పంటలను వర్షాధారంగా సాగుచేసుకోకూడదు.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జూన్ నెలలో నారుమడి పోసుకోకూడదు.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901